# మిడ్‌నైట్ మసాలా

## ఎం.ఆర్.రాజీ

## తహ... తహ...!

యింట్లో లైటు యింకా వెలుగుతూనే వుంది. ఆయింటి ఎదురింటి మేడ మీద వున్న గదిలోని ఆ ముగ్గురు బ్రహ్మచారులకు నిద్ర రావడం లేదు.

ఒకరు మన్మధరావు... మెడికల్ రిప్రజెంటేటివ్.

మరొకరు శివరావు... ప్రయివేట్ కంపెనీలో క్లర్క్,

యింకొకరు జగన్నాథ్... జల్సారాయుడు.

ముగ్గురూ బాచిలర్సే.

అనుకోకుండా ఫ్రెండ్స్ అయ్యారు.

డబ్బుకు, సెక్స్‌కూ మనుష్యుల్ని కలిపే పవరుం టుందేమో... ఓ రోజు టాంక్‌బండ్ మీద అమ్మాయిల కోసం కాపుకాసిన జగన్నాథ్‌కు ఆఫీసు నించి ... అలవాటుగా టాంక్‌బండ్‌కు వచ్చిన శివరావు తారసపడ్డాడు.

సాయంత్రం అయిందంటే అమ్మాయిల అందా లను ఎక్స్‌రే కళ్లతో చూడనిదే నిద్రపోని జగన్నాథ్‌కు శివరావు స్నేహం అనందాన్నే యిచ్చింది. ఆ ఆనందం తోనే మన్మధరావుని పరిచయం చేసేడు. మన్మధరావు మెడికల్ రిప్రజెంటేటివ్, శివరావుతో కలసి ఓ గదిలో అద్దెకుంటున్నారు. జగన్నాథ్ వచ్చి తను కూడా రూమ్ రెంట్ షేర్ చేసుకుంటానని చెప్పడంతో సరేనన్నారు. సరదాగా ఈవినింగ్స్ స్పెండ్ చేస్తారు ఆ గదిలో!

అదిగో అలా పరిచయం అయింది.

''ఎక్కడెక్కడ ఏయే ఫిగర్లు లభిస్తాయో, ఏ కాల్‌గర్ల్స్ రేటు ఎంతో ఠక్కున చెప్పెయ్య గల టాలెంట్ వున్న జగన్నాథ్ ప్రోత్సాహంతో అపుడపుడు అమ్మా యిల దగ్గర కు వెళ్లడం అలవాటు చేసుకున్నారు.

ముగ్గురు బ్రహ్మచారులే కాబట్టి, ముగ్గురికీ ఏ బాదర బందీలేవ్ కాబట్టి, ఏ గొడవా లేకుండా సాగి పోతున్నాయి వాళ్ల ఆటలు.

సరిగ్గా... అప్పుడే ఎదురింట్లోకి ఓ ఆంటీ దిగింది. అలాంటిలాంటి ఆంటీ కాదు.

★★★

విలాసిని అందంగా వుంటుంది. విలాసంగా నవ్వు తుంది. ముప్పయి అయిదేళ్ల విలాసిని ఎపుడూ సెక్సీగా కనిపిస్తూ, హస్కీ వాయిస్‌తో కవ్వించేలా వుంటుంది. ఎత్తు, ఎత్తుకు తగ్గ లావు, ఎద ఎత్తులతో ఎదుటి వాళ్లని చిత్తు చేసేలా వుంటుంది.

ఆమె భర్త పరశురామ్ ఏం చేస్తాడో తెలియదు. ఆ యింట్లోకి ఆ దంపతులు దిగిన నాటి నుంచీ, ఎదురింటి మేడమీద గదిలో వుండే ఆ బ్రహ్మచారు లకు నిద్ర పట్టటం లేదు.

దానిక్కారణం విలాసిని.... ఆమె సెక్సీ ఇన్విటేషన్.

★★★

ఆ రోజు రాత్రి అలవాటుగా డాబా మీద కుర్చీ వేసుకుని పాత డెబనార్ తిరగేస్తున్న మన్మధరావుకు విలాసిని కనిపించింది. తన వేపే చూస్తున్నట్టు అని పించి, తలతిప్పుకుని , దొంగచూపులు చూడ సాగాడు.

విలాసిని నైట్‌క్వీన్ చెట్టుకొమ్మకు ఆనుకుని వయ్యారంగా నిలబడి వుంది. తెల్లని గ్లాస్కో చీర, తెల్ల వాయిల్ బ్లౌజులో అందంగా వుంది. ఆమె పెట్టుకున్న రెండు గజాల సన్నజాజుల మాల ఆమె బారెడు జడలో విచ్చుకుని తెగ మురిసిపోతున్నాయి. మన్మధ రావు చూపులు పసిగట్టిన ఆమె పక్కనే వున్న రేడియో సౌండ్ పెంచింది.

ఏవేవో చిలిపి తలపులురుకుచున్నవీ!

అవి ఎలా..ఎలా..చెప్పాలో తెలియకున్నదీ! ఏవేవో..!

చేతులు రెండూ పిట్టగోడ మీద ఆనించి పాట వింటూ అతని వేపే చూడసాగింది.

తెల్ల చీరలో సన్నజాజి పూలతో తనని విలాసిని ఆహ్వానించినట్టే అనిపించింది మన్మధరావుకి.

విలాసిని అతని అవస్థకి నవ్వింది.

ఆమె పైట జారింది.

ఒక్కసారిగా ఆకాశంలో కాక, ఎదురింటి మేడ మీద మెరుపులు మెరిసినట్టు ఫీలయ్యాడు. ఆ మెరు పుల్లో ఆంటీ ఎద ఎత్తులు చూసి, చిత్తయి, ఆనక బిత్తర పోయి,ఆపై ఎక్సయిటయి పోయేడు.

తనూ ఓ వెర్రి నవ్వు నవ్వేడు.

బదులుగా ఆమె నవ్వింది. యిలాంటి విషయాల్లో మన్మధరావుకు సెక్స్ సెన్స్ (సిక్త్ సెన్స్ కాదు) బాగా పన్జేస్తుంది.

''లక్కీఫెలోవి రా మన్మధరావు'' అంటూ తన భుజం తనే చరుచుకుని, రంగంలోకి దిగాడు,

★★★

తెల్లారి పేపరు కావాలనే నెపంతో ఆంటీ యింటి తలుపు తట్టాడు. విలాసిని కంగారుగా ''అంకుల్ వెళ్లాక రా...'' అంది.

''యాహూ'' అని గెంతబోయి బలవంతాన ఆపు కున్నాడు. ఆయన వెళ్లాక వెళ్లాడు.

డెయిలీ పేపరు యిస్తూ, మిడ్‌నైట్ మసాలా చూపించింది. విలాసిని స్ప్రే చేసుకున్న పెర్‌ఫ్యూమ్ చూసి థ్రిల్ అయిపోయాడు. అలవోకగా ఆమె భుజం తగిలింది. అదాటున ఆమే గుండెలూ తగిలాయి. ఆలోచన పూర్వకంగా ఆమే తగిలింది.

వురుములు, మెరుపులూ లేకుండా వర్షం మొదలై నట్టు యిద్దరి మధ్యా శృంగారం కుంభవృష్టిలా కురి సింది.

విలాసిని అతన్ని బెడ్ రూమ్‌లోకి ఆహ్వానించింది. సింగిల్ నైటి వూడొచ్చింది.

అతనూ... ఆమె....

ఇద్దరి మధ్యా ఓదార్పులు, నిట్టూర్పులు...

ఆమె ప్రౌఢందాలు చూసి అతను గుటకలు మింగాడు. మంచి స్ట్రక్చర్, ఎత్తుకు తగ్గ లావు. అయినా సన్నటి నడుము అందంగా ఉంది. టోటల్ బాడీ మొత్తం సెక్సీబాడీ. పైగా యాక్టివ్ పార్ట్ తీసుకుంటోంది.

అతను రెచ్చిపోయాడు. ఆమె అనచ్ఛాధిత శరీర మ్మీద ముద్దులు ముద్రలు లేస్తుండిపోయాడు.

ఆమె పరవశంతో కళ్ళు మూసుకుంది.


★★★

''ధ్యాంక్యూ ఆంటీ... నా లైఫ్‌లో ఫస్ట్ టైమ్ ఇంత థ్రిల్‌ని ఎంజాయ్ చేసాను. ఏమిచ్చి రుణం తీర్చుకోను'' రెండో సారి ఆమెతోశృంగార యుద్ధం చేసాక అలిసిపోయి అన్నాడు మన్మధరావు.

''ఛ...ఛ... మన మధ్య రుణాలూ, ధ్యాంక్స్‌లూ ఎందుకు.... ఆయినకెప్పుడూ డబ్బు యావ.... కనీసం నాకు నెక్లెస్ చేయించాలన్నా ఆలోచన కూడా రాదు....'' అంది నిట్టూరుస్తూ.

అతనికి అర్ధమయ్యీ అవ్వనట్టు అనిపించింది.

రెండ్రోజుల తర్వాత విలాసిని మెడలో నెక్లెస్ మెరిసిపోయింది. యిన్నాళ్ళు బుద్ధిగా పొదుపు చేసుకున్న బ్యాంకులోని మన్మధరావు డబ్బుకు కాళ్ళొచ్చాయి. ఆమె కోసం నెక్లెస్ చేయించాడు, మళ్ళీ వస్తాను డాళింగ్, పదిరోజుల టూర్ అయిపోగానే నీ కోసం రెక్కలు కట్టుకుని వాలుతాను, అంటూ ఓ పది రోజుల పాటు ఆమెను తన యిద్దరి ఫ్రెండ్స్‌కు తెలియకుండా అనుభవించి మరీ అన్నాడు.



మన్మధరావు బిజినెస్ పనిమీద మద్రాస్ వెళ్ళాడు.

★★★

శివరావు బిడియంగానే లోపలికి అడుగుపెట్టాడు. ఆఫీస్ వదిలాక టాంక్ బండ్ దగ్గర అమ్మాయిలకు బీటేసి, ఆనక యింటికొచ్చాడు. సరిగ్గా అప్పుడే విలాసిని ఆంటీ డాబా మీది నుంచి సైగ చేసి పిలిచి చెప్పింది. ''బాత్రూం బోల్టు వూడిపోయింది. కాస్త రిపేరు చేసి పెడతారా...''

అడిగింది ఆంటీ. పైగా అంకుల్ లేని సమయంలో... వెంటనే...పుట్టి బుద్దెరిగాక ఎప్పుడూ స్క్రూ డ్రైవర్ కూడా పట్టుకోని శివరావు ప్లంబర్ లెవల్లో, పనిముట్ల పక్కింటి వాళ్లని అడుక్కొని మరీ బయల్దేరాడు.

★★★

తలుపు తీయగానే మాటలు వినిపించాయి.

''తలుపుకు గొళ్లెం పెట్టేసి రండి. మీరు పనిచేస్తూ వుంటే ఏ దొంగ వెధవైనా, సామాన్లు సర్దుకు పోవచ్చు...''

తలుపుకు గొళ్లెం పెట్టి హాలులోకి వచ్చాడు.

''బాత్రూం కుడివైపుకు వుంది'' ఆ మాటలు బాత్రూం నుంచే వినిపించినట్టనిపించినా, అది తన భ్రమ కాబోలుననుకొని, బాత్రూం తలుపు దగ్గరగా వేసి ఉండడంతో, తలుపు నెట్టి 'షాక్'తో అలాగే వుండిపోయాడు.

ఎదురుగా జల్లులా పడుతున్న షవర్ కింద విలాసిని ఆంటీ స్నానం చేస్తూ...

అతని చేతిలోని పనిముట్లు కింద పడ్డాయి.


విలాసిని పొడుగాటి జుట్టు నుండి చుక్కలు చుక్కలుగా నీరు జారి కింద పడుతోంది.

పెదవులు అదురుతున్నాయి.

సబ్బు నురగతో ఉన్న ఆమె శరీరం మీగడ పెరుగులా ఉంది.

అతనికి ఆగలేదు.

ఫ్రాసీడైపోయాడు.




ఒక్కుదుటున వాటేసుకున్నాడు.

షవర్ కింద ఇద్దరూ ఎంతసేపు జలకాలాడారో గుర్తులేదు.

★★★

''నీలాంటి భర్త నాకు దొరికి ఉంటే, లోన్ తీసుకునీ, అడ్వాన్సు తీసుకొనీ, నాకీపాటికి చేతులకు బంగారు గాజులు చేయించేవాడు...'' అంది. అతన్ని తన చేతులతో చుట్టేస్తూ.

అంతే... జీవుడు విలవిల్లాడి పోలేదు. ఆనందంతో ఆఫీసుకు పరుగెత్తి పోయాడు.

మరునాటి కల్లా... ఆమె చేతికి బంగారు గాజులు... ఇప్పుడు ఆఫీసు వదలగానే టాంక్ బాండ్‌కు వెళ్లడం లేదు శివరావు... విలాసిని వొళ్లో సేద తీరుతున్నాడు. ఆఫీసులో వున్న అన్ని లోన్లు ఆమె కోసమే ఖర్చు పెట్టేసాడు.

★★★

శివరావు సాయంత్రాలు టాంక్‌బండ్ దగ్గరకు ఎందుకు రావడం లేదో కనుక్కుందామని కారులో వచ్చిన జగన్నాథ్‌కు విలాసిని తారసపడింది.

ఆ తర్వాత వాళ్లు కలుసుకున్నారు. అది యాక్సిడెంటల్‌గా కాదు, ప్రయత్నపూర్వకంగానే...

ఇప్పుడు రోజూ ఉదయం నుంచి సాయంత్రం అయిదు వరకూ జగన్నాథ్ విలాసం, విలాసిని పడగ్గదే!

సాయంత్రం అయిదు దాటితే ''హమ్మో... అంకుల్ వస్తాడేమో... సరదాగా ఎప్పుడైనా అలా టాంక్ బండ్‌కు వెళ్లొద్దమన్నా కనీసం సెకండ్ హ్యాండ్ కారు అయినా లేదు...'' జగన్నాథ్ మీద ఒదిగిపోతూ, అతడ్ని తన కౌగిలిలో ఉక్కిరి బిక్కిరి చేస్తూ అంది.

ఆ రోజే తన కారు విలాసినికి ధారాదత్తం చేసేసాడు జగన్నాథ్ తనో సెకండ్ హ్యాండ్ స్కూటర్ కొనుక్కుని.

★★★

అలా ఆంటీ ఓర చూపులకు ముగ్గురు కరిగి, ఆమె కౌగిలిలో చిత్తయి పోయేరు.

★★★

ఆరోజు అనుకోకుండా జగన్నాథ్, శివరావు, మన్మథరావు కలుసుకున్నారు.

రాత్రయింది.

ఆరోజు అంకుల్ రాత్రివేళ బయటకు వెళ్లడం చూసి ఎవరికి వారు ఆంటీతో కమిటయిపోవాలని చూస్తున్నారు.

ఆ యింట్లో లైట్లు యింకా వెలుగుతున్నాయి. అప్పటికే విలాసినితో వాళ్ల నాలుగ్గోడల మధ్య సంబంధాలు మొదలై ఆరు నెలలు అయింది.

దాదాపుగా అందరి బ్యాంకు బ్యాలెన్సులూ గల్లంతు అవుతున్నాయి. అయినా వాళ్లింకా విలాసిని ట్రాప్‌లోనే వున్నారు.

వాళ్లిప్పుడు వదిలేసిన చెరుకు పిప్పిలాంటి వాళ్లు! ఎవరికి వారు మిగతా వాళ్లకి ఎలా 'మస్కా' కొట్టాలా? అని ఆలోచిస్తున్నారు.

పూర్ ఫెలోస్.

★★★

విలాసిని భర్త పరుశురామ్ వచ్చాడు లారీతో సహా.

లారీ బయట ఆగింది.

పరుశురామ్ బెడ్‌రూమ్‌లోకి నడిచాడు.

''సర్దడం అంతా అయ్యిందా?'' అడిగాడు విలాసినిని.

''అయ్యింది... పాపం! ఆ కుర్రాళ్లు చూడండి. మనం యిల్లు ఖాళీ చేస్తోన్న విషయం తెలియక ఆశగా చూస్తున్నారు'' అంది జాలిగా ఎదురింటి మేడ మీద గది వైపు చూస్తూ.

''చూడనీ డియర్... వాళ్లతో మనకిప్పుడు పని లేదు. వాళ్ల దగ్గర బ్యాంకు బ్యాలెన్సులూ అయిపోయాయి. వీళ్లతో లాభం లేదనే, మరో ఏరియాకు వెళ్తున్నాం... అక్కడ కూడా యిలాంటి వీక్ మైండెడ్ స్టుపిడ్స్ దొరక్కపోరు.

సెక్స్ బలహీనత వున్న యిలాంటి వాళ్లు వున్నంత వరకూ మనకే ఢోకాలేదు డియర్...'' అంటూ భార్యని దగ్గరకి లాక్కున్నాడు.

మరో రెండు గంటల్లో...

లారీ సామానుతో కదిలింది. విలాసిని యిల్లు ఖాళీ చేసింది. ఖాళీ అయినా తమ బ్యాంకు బ్యాలెన్స్‌ని, ఖాళీ అయిన తమ బుర్రలోని బుద్ధినీ చూసుకొని, వెర్రి మొహాలేసుకున్నారు.

అయినా వాళ్లు మారుతారా?

మరో విలాసిని ఎదురయితే... టెంప్టవ్వకుండా వుంటారా? హతోస్మి!

## ఇంటివారవుతున్న తారలు

'ఇల్లుకట్టి చూడు, పెళ్లిచేసిచూడు' అన్నారు పెద్దలు. పెళ్లిసంగతి ఎలా వున్నా ఇంటి విషయంలో మాత్రం జాగ్రత్త పడతున్నారు మన హీరోయిన్లు. తెరమీద కనిపిస్తేనే అరటిబోదెల్లాంటి తనకాళ్లను, బరువైన అందమైన తొడలను చూపించి కుర్రకారు మతిపోగొట్టే రంభ చెన్నైలో ఇటీవలే సొంత ఇంటి ప్రవేశం గావించింది. మోయలేని ఎత్తులతో యువతకు నిద్ర లేకుండా చేస్తున్న రాశికూడా ఇటీవలే సొంత ఇల్లు కట్టేసింది. దేవయాని కూడా ఇంతకు ముందే ఒకసొంత ఇల్లు నిర్మించుకుంది. ఇప్పుడు సిమ్రాన్‌కూడా అదే బాటలో ఉంది. హోటల్ కాపురం నుంచి అద్దెకు ఒక ఇల్లు తీసుకుని కాపురం పెట్టింది. త్వరలో ఒక ఇల్లు కట్టుకోవాలని ఆరాట పడుతోందట. ( ఎందుకు అభిమానులను అడిగితే గుడే కట్టించే వారుగా)

